


భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

# మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం

### మున్సిపల్ కమిషనర్ల నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం

**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలపై మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికలపై సంసిద్ధత సమావేశం నిర్వహించారు.మున్సిపల్ ఓటరు జాబితా పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని,ఇందుకుగాను వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేసి పారదర్శక జాబితాను రూపొందించాలని ఆదేశించారు.ముఖ్యంగా ఒక కాలనీలో ఉండే ఓట్లు రెండు,మూడు వార్డుల్లో విభజించిన చోట జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసుకోవాలన్నారు.ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించినట్లు ఈనెల 8న వెరిఫికేషన్ సమర్పించాలన్నారు.



పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్తు, దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు ర్యాంపులు, వీల్ చైర్ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మల్లేశం, శ్రీనివాస్, రామదుర్గారెడ్డి, సుదర్శన్,దండు శ్రీనివాస్,ఎన్నికల విభాగం డిటి విజయ్ హాజయ్యారు.

**అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించాలి**

మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై 825 అభ్యంతరాలు వచ్చాయని,ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై ఎక్కువగా అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 800 ఓట్లకు మించి ఎక్కువ ఓటర్లు ఉన్నచోట్ల అదే లొకాలిటీలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్టోబర్ 1, 2025 ఆధారంగా బిఎల్ఓ ల ద్వారా ఫామ్ 7,8 లో తీసుకున్న వివరాల ఆధారంగా ఓటర్ల అప్‌డేషన్ ఉంటుందని తెలిపారు.

# మహాలక్ష్మితో ఆర్‌టిసికి పూర్వవైభవం

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి :** మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్రంలో ఆర్టీసీకి విపరీతమైన డిమాండ్ పెరిగిందని, మహిళలు ఈ సౌకర్యాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ, సౌకర్యాలపై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే యాదగిరిగుట్ట అతిపెద్ద డిపో అయినందున, అక్కడికి మరిన్ని ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని, పాఠశాలలకు సెలవులు ఉన్న సమయంలో కూడా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సుల్లో ప్రస్తుతం మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తించడం లేదని, దీనివల్ల ఆలయ ఆదాయంపై భారం పడుతోందని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. కొండపైకి వెళ్లే బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. గత పదేళ్ల పాలనలో ఆర్టీసీ కార్మికులు ధర్నాలు చేస్తూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మన ప్రజాపాలన ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాట పట్టిందని, ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించడం ద్వారా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అయిలయ్య స్పష్టం చేశారు.

# నకిరేకల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్‌ను రెవెన్యూ డివిజన్‌గా, అమ్మనబోలును మండల కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు.అమ్మనబోలు మండల ఏర్పాటుపై ఇప్పటికే పలుమార్లు మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భౌగోళిక విస్తీర్ణం,పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్త రెవెన్యూ డివిజన్ అవసరమని చెప్పారు.నకిరేకల్ కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుతాయని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన ఇబ్బందులు ప్రజలకుతగ్గుతాయని పేర్కొన్నారు. అమ్మనబోలును మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రాంత అభివృద్ధిచెందుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సాహం

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ హాస్పిటల్ తనిఖీ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకున్న భరత్ చంద్రకు 200 గజాల ప్లాటు పట్టా సర్టిఫికెట్‌తో పాటు రూ.5000 నిత్యవసర వస్తువులను అందజేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. భరత్ చంద్రను చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త ఉండాలని సూచించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారా యణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్‌ను కలెక్టర్ తనిఖీ చేశా రు. ఆస్పత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం, ఇన్ పేషెంట్ వార్డులు, ప్రసాద్ విభాగం, ల్యాబ్, తదితర విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు నాణ్యత పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ డ్యూటీ హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద మధ్యతరగతి కుటుంబాలను సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండలంలోని షుగర్, బిపిలతో ఎంతమంది బాధపడుతున్నారు. ఎంత మంది ప్రభుత్వాసుపత్రి టాబ్లెట్లు తీసుకెళ్తున్నారని ఆరా తీశారు. ఏ గ్రామాలలో ఎంతమంది ఆశలు ఉన్నారని, ఎంతమంది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరుగుతున్నాయని ప్రత్యేకంగా అడిగి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి ముందు భాగంలో ఉన్న సిసి రోడ్డుకు, మీటింగ్ హాల్ ఏర్పాటుకు ఎస్టిమేంట్‌ను పంపాలని ఎంపీడీవో ప్రమోద్ కుమార్‌కు ఆదేశించారు. డాక్టర్లు, బాధ్యతయుతంగా పనిచేయాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, స్థానిక ఎస్సై జగన్, వైద్యాధికారులు జ్యోత్స్న, రవీనా, ఆఐ కట్ట పాండు, జూనియర్ అసిస్టెంట్ రాధిక, సూపర్వైజర్స్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహానగరంగా నల్లగొండ



# నేలమర్రి గ్రామానికి బస్ సర్వీసులు పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/మునగాల:** కోదాడ డిపో బస్సులు మండల కేంద్ర నుండి నేలమర్రి గ్రామానికి బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బచ్చలకూర సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో నేలమర్రి గ్రామానికి కోదాడ నుండి మునగాల, తాడ్వాయి, వెంకట్రాంపురం మీదుగా నేలమర్రి గ్రామానికి బస్ సర్వీసులు నడిచేవని, కాని వాటిని కొంతకాలంగా నిలిపివేయడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నేలమర్రి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# మహిళను ఢీకొట్టిన ద్విచక్రవాహనం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని మఠంపల్లి రోడ్డు బాబు ఆసుపత్రి వద్ద మంగళవారం ఉదయం మహిళను ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటనలో మహిళకు తీవ్రగాయాలై రక్తస్రావం జరిగి అపస్మారక స్థితిలో వెళ్లడంతో స్థానికులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న ఇందిరాల వరలక్ష్మి గా గుర్తించారు. ఈ రోజు ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తుండగా ద్విచక్ర వాహనం హెచ్ఎఫ్ డీలక్స్ వరలక్ష్మి ని ఢీకొట్టడంతో ఆమెరోడ్డుపై బలంగా పడటంతో పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## నేతాజీ యువజన మండలి సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో దొంతరబోయిన మురళి కృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డ్ సభ్యులు కొంగరి పుష్పలత, పైళ్ల ప్రసన్న, గడ్డం సతీష్ గౌడ్, నాతి శంకరమ్మ, లోడి శ్రీనివాస్, బూడిద శేఖర్, ఎలగందుల సైదులుపాల్గొన్నారు.

# మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం (ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం) సన్నాహక మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య హాజరై మాట్లాడుతూ మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రామన్నపేటలో వివిధ గ్రామాల యువతని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ పాల్గొన్నారు.



# పిహెచ్‌డి సాధించిన తొలి పరిశోధకుడిగా పద్మభూషణాచారి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** అనురాగ్ యూనివర్సిటీ, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ నుంచి పిహెచ్‌డి పట్టాను వేములూరి పద్మభూషణాచారి విజయవంతంగా పూర్తి చేశారు. స్టెబిలిటి ఇండికేటింగ్ మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై లిక్విడ్ క్రోమటోగ్రఫి అనే అంశంపై నాలుగు సంవత్సరాల పాటు పరిశోధన చేసి, 2025 డిసెంబర్ 30న డాక్టరేట్‌ను పూర్తి చేశారు. చింతలపాలెం మండలం నుంచి ఫార్మసీ విభాగంలో పిహెచ్‌డి సాధించిన తొలి పరిశోధకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన అనురాగ్ ఫార్మసీ కాలేజ్, కోదాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధనను డాక్టర్ డి షిరీఫా మార్గదర్శకత్వంలో పూర్తి చేయగా ఆమె సహకారానికి, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. చారి తండ్రి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్, పిఏసిఎస్ చింతలపాలెం చైర్మన్ వేములూరి రంగాచారి, స్వగ్రామం గుడిమల్కాపురం, చింతలపాలెం మండలం. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన సందర్భంగా ఆయన ఆనం దం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశీర్వాదాలే తన విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు.

# బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బిసి) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి వట్టె జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌కు చట్టబద్ధమైన బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయడంతోపాటు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం అత్యంత కీలకమన్నారు. బిసి వర్గాలకు న్యాయం జరగాలంటే, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే బిసి సబ్‌ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయడమే ఏకైక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి అంజయ్య, మీర్అక్బర్, కొన్నె మంజుల గౌడ్, నారాయణదాసు కవిత, కవిత, కుంభం నాగరాజు, ఆవుల అంజయ్య, బొల్లె సైదులు, కరుణాకర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో మాక్ పార్లమెంట్




**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పార్లమెంట్ నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. ఈ పార్లమెంట్ సమావేశంలో సభ నిర్వహణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సలీంషరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులతో చట్టసభల నిర్వహణ ద్వారా సమకాలీన సమస్యలు, చట్టాల తయారీ పట్ల, ప్రజాప్రతినిధుల సభల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. వివిధ పాత్రలు ప్రొటెం స్పీకర్, స్పీకర్, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, మంత్రులు, ఎంపిలు, బాడీగార్డ్స్, రికార్డు సిబ్బందిగా అనుకరణ చేసిన విద్యార్థులను అభినందించారు. మాక్ పార్లమెంట్‌లో భాగంగా స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాల సమయం, నిర్వహణ, బిల్లులు ప్రవేశపెట్టడం, సమకాలీన సమస్యలపైచర్చలు, అధికార, స్వపక్షం వాదోపవాదనలు, వాడివేడిగా చర్చలు, పోడియం దగ్గరకి దూసుకురావడం, బిల్లు పేపర్లను చించి విసిరివేయడం లాంటి చేయడంతో వాస్తవ పార్లమెంట్‌లో లోకసభ నిర్వహణ తీరును తలపించిందని విద్యార్థులు తెలిపారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు డి.లింగయ్య, ఉపాధ్యాయులు కరుణ, కందిమళ్ల రవి, బదుగుల సైదులు పాల్గొన్నారు.



# పాఠశాల బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఈదులగూడ ప్రాథమికోన్నత పాఠశాలను డీఈవో భిక్షపతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించి పాఠశాలను బలోపేతం చేయాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులను సెల్ఫ్ డిఫెన్స్, మధ్యాహ్న భోజన వివరాలను, మౌలిక వసతుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంఈవో ఆర్.మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభినందనీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చిన్నతనం నుంచే చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్‌వాడి ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన అండర్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో బకల్‌వాడి పాఠశాల బాలికలు విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని అభినందించి మాట్లాడారు. క్రీడల వల్ల కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని అన్నారు. మన మిర్యాలగూడ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్యం శ్రీధర్‌రెడ్డి విద్యార్థులకు రూ.15వేల నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పంగ సైదులు తదితరులు పాల్గొన్నారు.






# ఐలయ్య సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పంజాల ఐలయ్య(85) అనారోగ్యంతో మృతి చెందగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మృత దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ నియమ నిబంధనలకు కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసినారనీ, పార్టీ నియమావళి ప్రకారం పని చేస్తూ ఆత్మకూర్ కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా, గీత పనివారల సంఘం అధ్యక్షులుగా, ఏఐటీయూసీ హమాలీ సంఘం అధ్యక్షునిగా పార్టీకి ఎన్నో సేవలు అందించారని వారన్నారు. వీరి మరణం కమ్యూనిస్టు పార్టీ ఆత్మకూరు గ్రామ శాఖకు తీరని లోటు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, యాస బుచ్చిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కసరబోయిన సత్తయ్య, శాఖ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, నాయకులు సుల్తాన్ పురుషోత్తం, అంబోజు రాములు పాల్గొన్నారు.

# సమాజ సేవే లక్ష్యం




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు సుమారు 200 మంది పేషెంట్స్‌కి మంచి భోజనం, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రామన్నపేట హరిజనవాడ పాఠశాల, జనంపల్లి ప్రైమరీ పాఠశాల, నిజాంపల్లి ప్రైమరీ పాఠశాల నందు విద్యార్థులకు న్యూట్రిషన్ స్నిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గాలయ్య, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ భాస్కరరావు, లయన్ కృష్ణా రెడ్డి, లయన్ సిద్ధప్ప, లయన్ వెంకటేశం, లయన్ సత్యనారాయణ, లయన్ నర్సిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం లయన్ గాలయ్య అధ్యక్షుల వారిని క్లబ్ నుండి సన్మానించారు.

# 10న ఛలో సూర్యాపేట

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 10న చలో సూర్యాపేటలో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోతున్నారని మరికొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని వారిని ఆదుకోవడానికి వెంటనే ప్రభుత్వం కమిటీని వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులు ప్రతి ఒక్కరు బహిరంగ సభకు హాజరుకావాలని ఇదే ఆహ్వానంగా భావించాలని ఆయన అన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి చేనేత సెల్ ఆధ్వర్యంలో బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసి చేనేత సమస్యలపై అసెంబ్లీలో చర్చించవలసిందిగా మంగళవారం వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, చేనేత భరోసా చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ స్కీము అమలు చేయాలని చేనేత సహకార సంఘాలు ఎన్నికలు వెంటనే జరిపించాలని కోరారు. తక్షణమే కార్మికులకు రూ.లక్షల రుణమాఫీ డబ్బులను బ్యాంక్ అకౌంట్లో జమ చేయాలని లేనియెడల రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీలోకి సూర్య

**ప్రజాపక్షం/చిట్యాల:** అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కమిటీలోకి నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన కొంపెల్లి సూర్యను ఎంపిక చేశారు. ఈ నెల 3, 4, 5లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర ఎబివిపి మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ సూర్యను స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ కో కన్వీనర్‌గా నియమి స్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం సూర్య మహాత్మా గాంధీ యూనివర్సిటి ఎబివిపి ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గతంలో పట్టణ కమిటి అధ్యక్షుడిగా కూ డా పనిచేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటిలో బా ధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడిగా కృతజత లు తెలియజేస్తూ పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/చిట్యాల:** ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని వివిధ పాఠశాలల్లో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు.

## రామునిగుండ్ల తండా అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రామునిగుండ్ల తండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని నూతనంగా గెలుపొందిన సర్పంచ్ రమావత్ సంగీత సురేష్‌నాయక్‌లు అన్నారు. మంగళవారం రామునిగుండ్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళలకు సర్పంచ్ గ్రామ పంచాయతీ ఆవరణంలో వార్డు సభ్యులతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు గణేష్, మంజుసక్క, ద్వాలి మంగ్య, మంగిబోడ, మౌనిక జాను, పార్వతిరమేష్, చింటు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హాస్టల్స్ కో -కన్వీనర్‌గా గోపిచంద్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఏబివిపి తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్‌గా యలమల గోపిచంద్ ను ఏకగ్రీవంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఏబివిపి 44వ రాష్ట్ర మహాసభలలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గోపిచంద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఏబివిపి తెలంగాణ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా రంగం, హాస్టళ్ల సమస్యపై నిరంతరం పోరాడి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.

## డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : టాస్కా శాఖ తరపున ఎమ్మార్వో శేషగిరిరావు, అడ్డగూడూరు గ్రామ సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్‌ని సన్మానించి టాస్క డైరీ , క్యాలెండర్‌ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో టాస్క మండల అధ్యక్షులు కానుగుల రాము, కార్యదర్శి బైరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల యాదగిరి, కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, బుచ్చి మల్లయ్య పాల్గొన్నారు.



# మైనర్లు వాహనాలు నడపడం నేరం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మైనార్టీ తీరని బాల, బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపటం చట్టరీత్య నేరమని అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరీన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మోటార్ వాహనాల చట్టంలో పొందుపర్చిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హెల్మెంట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపటం చట్ట ప్రకారం నేరమన్నారు. అట్టి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడావిధించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నగేష్ రాథోడ్, సైదాహుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్‌నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణపై రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రైతులు సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణపై అవగాహన పెంచుకోవాలని సుస్థిర వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకళ అన్నారు. మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ మేనేజ్‌మెంట్ ఆర్థిక సహాయంతో సేంద్రియ వ్యవసాయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పూర్తిగా సేంద్రియపద్ధతిలో సాగుచేసి అన్ని రకాల ఉత్పత్తులపై సేంద్రియ ధృవీకరణను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఆహారధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పూల తోటలతో పాటు మిర్చి, పసుపు వంటి సుగంధ ద్రవ్యాల పంటల సాగు చేపట్టిన రైతాంగం సేంద్రియ ధృవీకరణ పొందాలన్నారు. ప్రతి ఏడాదికి ఒక హెక్టార్‌కి 700 రూపాయల ఖర్చు అవుతుందని, వీటిలో ఆహార ధాన్యాలు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాల సేంద్రియ పంటగా ధృవీకరణ పొందేందుకు రెండు సంవత్సరాలు పడుతుందని తెలిపారు. అనంతరం హైద్రాబాద్‌లోని సుస్థిర వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వివిధ రకాల పంటలో కషాయాలు, ద్రావణాలు తయారి వాటిని ఉపయోగించే పద్ధతులు, పంట మార్పిడి విధానంపై రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఉపాధ్యాయుడి చేయూత అభినందనీయం




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తాను పనిచేసే పాఠశాలకు చేయూతనందించేందుకు ఉపాధ్యాయులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బోళ్ల గోవిందరెడ్డి 5వేల రూపాయల విలువ గల చెత్త బుట్టలు, మూడు డ్రమ్ములను మంగళవారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న పనులకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం అందించి ఇతరులకు ఆదర్శంగా నిలవడం హర్షనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు గోవిందరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, సునీలారాణి, ఆర్.శోభన, ఎండి ఖాజామొయినుద్దీన్, ఎస్.భాగ్య లక్ష్మి , నాగేందర్, ధనలక్ష్మి , హుస్సేన్, కృష్ణప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎముకలు, కీళ్ల వైద్య శిబిరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హైద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం హుజూర్‌నగర్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఎముకల, కీళ్ల వ్యాధుల వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ సతీష్‌కుమార్ రోగులను క్షుణ్ణంగా పరిశీలించి మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ, బుజాల నొప్పులు ఆర్థరైటిస్, వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సలహాలు, చికిత్సలు చేశారు.



## బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/దేవరకొండ;** హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనధారులకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయొద్దని దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం సాయంత్రం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నినాదాన్ని ప్రమోట్ చేయడానికి లయన్స్ క్లబ్ సహస్త్రమహిళలతో కలిసి దేవరకొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సహస్త్ర మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



## నేడు సూర్యాపేటలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలో బుధవారం సాయంత్రం సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ హాజరుకానుండగా, ప్రముఖ పాత్రికేయులు, రచయిత పులగం చిన్నారాయణ విశిష్ట అతిథిగా పాల్గొననున్నారు. సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ ఆరాధనోత్సవాలను బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులచే శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు, నృత్యప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం సుధా బ్యాంక్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పురప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మిన్నా రామకృష్ణ, అప్పం శ్రీనివాస్, పటేల్ నరసింహారెడ్డి, ఏపూరి శ్రవణ్ కుమార్, బోనగిరి భాస్కర్, బొలిశెట్టి మధు, తోట శ్యాంప్రసాద్, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొని పత్రాన్ని ఆవిష్కరించారు. త్యాగరాజ స్వామి సంగీత వారసత్వాన్ని స్మరించుకుంటూ నిర్వహించనున్న ఈ ఆరాధనోత్సవాలకు సంగీత ప్రియులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం, పేదలు, కూలిల హక్కులకు విరుద్ధమని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మేకల నాగేశ్వరరావు, సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, ఉప సర్పంచ్ యనాల సోమయ్య, వీసాల వెంకటేశ్వర్లు, కోటయ్య లు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కోట్లాది గ్రామీణ పేద కుటుంబాలకు జీవనాధారమని, మహాత్మాగాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను చెరిపివేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల వెంకటేశ్వర్లు, నర్సింహరావు, జంగం కోటేశ్వరరావు, కేశగాని జానకిరాములు, గండు యల్లయ్య, కమళ్ల శ్రీకాంత్, వెంకటి, ఆదూరి కార్తీక్ పాల్గొన్నారు.

## ముగిసిన జిఎన్ఎం కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో మిడ్‌వైఫరీ శిక్షణ (జిఎన్ఎం) కోర్సు ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఐడిఓసి సూర్యాపేటలో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరై మొత్తం 279 సీట్లకు కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించినట్లు పేర్కొన్నారు. మెరిట్, రోస్టర్ ప్రకారం అభ్యర్థులకు సీట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా నర్సింగ్ అధికారి డాక్టర్ జ్యోతి కుమార్, జిజిహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణా రాఘవేంద్రరావు, డిడి, సోషల్ వెల్ఫేర్ విభాగం అధికారులు పాల్గొని కౌన్సిలింగ్‌ను పర్యవేక్షించినట్లు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాళ్లు, వైద్యాధికారులు పాల్గొని సహకారం అందించినట్లు చెప్పారు.






## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్. వెంకన్న విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణ ,ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెంట్, సీట్ బెల్ట్ వాడకం ప్రాముఖ్యతపై వివరించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు తగు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , ప్రయాణికులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్కు అందజేత



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన నిమ్మగోటి భరత్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగారపు సురేష్, వార్డు మెంబర్ ఎల్లంల యాదగిరి, మేకపోతుల శ్రీకాంత్, మేకపోతుల యుగంధర్, మేకపోతుల సుందర్, షేక్ ఇక్బాల్, షకీల్, సలీం, సిద్దు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రతీ ఒక్కరూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామంలో కొలువైన ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సందె మల్లమ్మ నిరంజన్, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, గ్రామ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, మోర కిరణ్, జూలురి శ్రీధర్, వీరమల్ల వెంకటయ్య పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2026 డైరీ మరియు క్యాలెండర్ గుండ్లపల్లి మండల విద్యాధికారి గోప్యనాయక్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి పవన్, ఉపాధ్యక్షులు సుజాత, కోశాధికారి రాంబాబు పాల్గొన్నారు.




## ఈనామ్‌పై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** లొయోలా అకాడమీ సికింద్రాబాద్‌కు చెందిన బిసిఎస్ అగ్రికల్చర్ విద్యార్థులు రావెప్ కార్యక్రమంలో భాగంగా గాజులమల్కాపురం గ్రామంలో రైతులకు ఈనామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ నామ్ ప్రాముఖ్యత, ఉపయోగాలు, పని విధానం గురించి రైతులకు సులభంగా వివరించారు. ఈ నామ్ ద్వారా రైతులు తమ పంటలను దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులకు ఆన్‌లైన్‌లో విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. నమోదు విధానం, నాణ్యత పరీక్ష, ఆన్‌లైన్ బిడ్డింగ్, డిజిటల్ చెల్లింపుల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ నామ్ వేదిక వల్ల ధరల్లో పారదర్శకత, మధ్యవర్తుల తగ్గింపు, న్యాయమైన ధరలు, వేగవంతమైన చెల్లింపులు నేరుగా బ్యాంక్ ఖాతాలకు చేరుతాయని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఆసక్తి చూపుతూ భవిష్యత్తులో ఈ నామ్ ద్వారా పంటల విక్రయానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతుల ఆదాయం పెంపుకు దోపదపడుతుందని నిర్వాహకులు చెప్పారు.

## చదువుతోపాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యం




**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** విద్యార్థులకు చదువుతోపాటు శారీరక దృడత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచ్ బల్గూరి స్నేహదుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య సందర్శించారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, పాఠశాల నిర్వహణ విధానం, బోధనస్థాయి డిజిటల్ బోర్డుల సంఖ్య, వాటి ఉపయోగం వాటి పనితీరు ఇంకా ఏ వసతులు అవసరమో అన్ని విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆమె విద్యార్థులకు ఫుట్‌బాల్‌లు అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత మెరుగుపడేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి జీవిత, ఇర్లా శ్రీనివాస రెడ్డి, కొండ ధనమూర్తి, శ్యామకూరు గురవయ్య, నాగస్వరూప్, విద్యార్థులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్స్ ఉచిత మెగా వైద్య శిబిరం




**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నకిరేకల్‌నల్లగొండ లయన్స్ క్లబ్స్, నకిరేకల్ నవ్య క్లబ్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించగా, హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం సేవలందించింది. పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.శిబిరంలో 224 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించగా, హైదరాబాద్ శ్రీ నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో 124 మందికి కంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. యశోద ఆసుపత్రి డిప్యూటీ మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 మంది వైద్యులు సేవలందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిచ్చయ్య, రేపాల సతీష్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, డీసీలుఎన్. రామ్మోహన్‌రావు,బచ్చుపల్లి రవీందర్రావు, ఎదుళ్ల అంజిరెడ్డి,గ్రామ సర్పంచ్ జయమ్మ రాఘవులు,ఉప సర్పంచ్ బచ్చుపల్లి రామలింగారావు,ఎర్ర శంభులింగారెడ్డి,జోన్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టాయిలెట్లు, స్టోర్‌రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** దాతల సహాకారంతో గ్రామాభివృద్ధికి బాట వేయడమే లక్ష్యంగా నిర్మాణాలు చేపట్టినట్లు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్మల్ చెర్వు గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన టాయిలెట్లు, స్టోర్ రూమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. దాత, 9వ వార్డు సభ్యులు ఆరె.వెంకటరెడ్డి తల్లి లక్ష్మమ్మ స్వం త ఖర్చులతో టాయిలెట్ల నిర్మాణానికి సహ కారం అందించగా, స్టోర్ రూమ్ నిర్మాణానికి బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుగురి సత్యనారాయణరెడ్డి నారాయణమ్మ దంపతు లు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, నాయకులు కందుల త్రివేణి నవీన్, అమరారపు నాగయ్య, ఆర్.వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటు

**ప్రజాపక్షం/డిండి;** పేదల సంక్షేమం కోసం ప్రజల అవసరాలకనుగుణంగా ప్రజలు తమ గ్రామాల్లోనే వ్యవసాయ భూముల్లో పనిచేసుకొని ఉపాధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా అమలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరును తొలగించడం సబబు కాదని కాంగ్రెస్ డిండి పట్టణ మాజీ అధ్యక్షులు మూడావత్ మల్లేష్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు సరికాదని భారత స్వాతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం రావడానికి ప్రధాన కారణమైన గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటని తక్షణమే గాంధీ పేరు తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని



## చిత్రియాల గ్రామంలో యువత ముందడుగు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామ యువకులు గ్రామ అభివృద్ధికి ముందడుగు వేశారు. గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపుల, మూలమలుపుల వద్ద కంప చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి రోడ్డుకు అడ్డంగా వచ్చి వాహనదారులు, పాదాచారులు ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో గ్రామంలోని యువత ముందడుగు వేసి సొంత ఖర్చులతో మంగళవారం జేసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపు పెరిగిన చెట్లను తొలగించారు. రోడ్డుకు ఇరువైపు, మూలమలుపుల వద్ద చెట్లు పెరగడంతో వాహనాలు ఎదురురెదురుగా ఢీకొనే ప్రమాదం ఉందన ముందస్తుగా యువత ముందుకు వచ్చి చెట్లను తొలగించారు. గ్రామ యువత స్వయంగా వారి ఖర్చుతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించడంతో గ్రామస్థులు యువతను అభినందించారు. గ్రామల భవిష్యత్తుకు యువత ముందుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ పెద్దలు అన్నారు.

## స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్పి సమక్షంలో దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించడం జరుగుతుందని సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల వారు తేది 08/01/2026 ఉదయం 10 గంటలకు దేవరకొండలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలకు రూ. 10వేలు, నాలుగు చక్రాల వాహనాలకు రూ. 30వేలు సెక్యూరిటి డిపాజిట్‌తో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. సెక్యూరిటి డిపాజిట్ మొత్తాన్ని అదే రోజు విఫలమైన వారికి తిరిగి చెల్లిస్తామని, ఆసక్తిగల వారు అధికారులు నిర్ధేశించిన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మర్రిపడిగ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం శంకస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20లక్షలు, గ్రామంలో అంగన్‌వాడీ భవనానికి రూ. 12లక్షలు, పాఠశాల ప్రహారీకి రూ. 4లక్షలు మంజురు కావడం జరిగిందని త్వరితగతిన పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోనే మర్రిపడిగ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో, పంచాయతీ రాజ్ ఏఈ, పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ గీతకార్మికులకు అందని వాహనాలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కులవృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని కుల వృత్తులకు గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించింది. ఇందులో భాగంగా కల్లు గీతా వృత్తిదారులకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ద్విచక్ర వాహనాలను అందించేందుకు ప్రథకాన్ని ప్రవేశపెట్టిన ఆ పథకం ఆచరణకు మాత్రం నోచుకోలేకపోయింది. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో కుల వృత్తులను ప్రోత్సహిస్తూ కల్లు గీత వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్విచక్రవాహనాలను అందించాలని గీతా పనివార సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## ఈనెల 14న గోదా శ్రీనివాస కళ్యాణం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాల పరిసమాప్తిగా ఈనెల 14న జరగనున్న గోదా శ్రీనివాస కళ్యాణం కరపత్రమును మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆవిష్కరించారు. ఉభయ రాష్ట్రాల్లోనే అంగరంగ వైభవంగా జరుగుతున్న 12 వందల మంది జంటలు ఏక రూప సాంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొంటున్న ఈ కళ్యాణానికి తగిన ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరిఆచార్యులు, కక్కిరేణి శ్రీనివాస్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, బజ్జూరి కృష్ణయ్య, రవీందర్, మాధవరావు, వికాస తరంగిణి కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏరియా సరఫరా చేయాలని బిజెపి మండల అధ్యక్షులు పెదబాబు భరత్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ హేమలతతో పాటు పాటు ఏఈఓ కిషోర్ నాయక్‌కు జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర సాంబమూర్తి తో కలిసి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత తీవ్రంగా ఎదురవడానికి గల కారణాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవాజి సత్యనారాయణ,పెదమా వెంకన్న,పైడిపల్లి సోమయ్య,బిజెపి సీనియర్ నాయకులు బొల్లెద్దు లావయ్య,ఏటా మహేష్,ప్రథమ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా సరఫరా

**ప్రజాపక్షం/హాలియా:** యూరియా బ్లాక్ మార్కెట్ కి ధరలకుండా రైతులు ఇబ్బందులు ఎదురుకోకుండా ఉండేందుకే పార్టీ లేజర్ యాప్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు. మంగళవారం కొత్తపల్లి సొసైటీ కేందంలో ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న యూరియాను అందరి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ యూరియాను పక్కదారి పట్టించి బ్లాక్ చేసే అవకాశం లేకుండా ఉండేందుకే ఈ ఫర్టిలైజర్ యాప్ ను రైతులకు అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన చెప్పారు. సోమవారం నుంచి మంగళవారం వరకు 50 టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు.ఈ యాప్ ద్వారా రైతులకు కావలసిన యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రతి రైతు ఎవరిపై ఆధారపడకుండానే స్వతహాగా యూరియాను బుక్ చేసుకుని పొందవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కార్యక్రమంలో ఏడీఎం సరిత, ఏ ఈ ఓ నాగయ్య, సొసైటీ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత అవగాహనపై విద్యార్థుల భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో పట్టణ పోలీసులు, ఆర్‌టిఏ అధికారుల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులతో రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణపై భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌టిఓ జయప్రకాష్‌రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్యలు ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కోర్టు చౌరస్తా, శంకర్‌విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ జంక్షన్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులచే



మానవహారం నిర్వహించి వినూత్న రీతిలో పౌరులకు, వాహనదారులకు రోడ్డు భద్రత కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బట్టీపట్టి చదివే విధానానికి స్వస్తి పలకాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** విద్యార్థులు బట్టీ పట్టి చదివే విధానానికి స్వస్తి పలికి విషయాన్ని అవగాహన చేసుకొని చదవాలని మానసిక వైద్య నిపుణులు మహీపతి శ్రీనివాస రావు,ఎం.గాయత్రిలు అన్నారు.మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్ లోని పీఎంశ్రీ,ఎక్స్‌పర్ట్ అండ్ ఎమినెంట్ టాక్‌లో భాగంగా పదవ తరగతి,ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని సరైన నిద్ర అవసరం అని,మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థు



లకు సూచించారు.ఎంఈఓ మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినపుడే విజయం సాధిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయదురుద్దేశంతో విధుల నుంచి తొలగింపు



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామపంచాయతీలో గత 30 సంవత్సరాలుగా ఎంపీడబ్ల్యు వర్కర్ గా పనిచేస్తున్న దాసరి నర్సయ్యను ఎలాంటి కారణం లేకుండా రాజకీయ కోణంలో వారికి గత 14 నెలలుగా జీతం ఇవ్వక పోగా నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ విధుల నుంచి తొలగించి తీర్మానం చేయడం జరిగింది.అందుకు నిరసనగా గ్రామస్తులు దాసరి నర్సయ్య కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వారు పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నారని రాజకీయ దురుద్దేశంతో మంగళవారం నూతనంగా ఏర్పడిన పాలకవర్గం నరసయ్యను తొలగించడంతో నర్సయ్య కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని తీవ్ర అసంతృప్తి వెల్లడించారు.తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు,మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు,ప్రస్తుత వార్డ్ మెంబర్లు కేసానీ పూర్ణయ్య,పొనుగోటి అరుణ,నాంపల్లి సరిత,చిట్యాల విమలమ్మ మరియు నాంపల్లి జగన్,కేసాని రంగారావు,చింతకాయల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** వాసవి కపుల్స్ క్లబ్ 2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులు కందగట్ల బాలాజీ, జనరల్ సెక్రటరీ శ్రీకాకోళ్ళ వెంకన్న, కోశాధికారి గుండా శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు తేలుకుంట్ల రాజు,కోశాధికారి బ్రహ్మదేవర వేణు, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, రీజియన్ చైర్మన్ గుండా నరేందర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, సభ్యులు పారేపల్లిరవి పాల్గొన్నారు.




## హెల్మెట్ ధరించు.. పెట్రోల్ కొట్టించు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజల ప్రాణాలను కాపాడటం, రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా నల్లగోండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు బుధవారం నుంచి నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన అమల్లోకి వస్తోంది. ఈ నేపథ్యంలో నకిరేకల్ పట్టణంలోని వివిధ పెట్రోల్ బంకుల్లో అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని ఫ్లెక్సీల ద్వారా స్పష్టంగా తెలియజేస్తున్నారు. పెట్రోల్ బంకు సిబ్బంది వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నారు.





## సైబర్ వారియర్స్‌కు అభినందన

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సైబర్ మోసానికి గురైన నగదును తిరిగి బాధితుల ఖాతాలో జమ చేయడంలో, కేసులను త్వరగా ఛేదించడం, సైబరే నేరాల నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రతిభ చూపి బాగా పనిచేసిన సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సూర్యాపేట టౌన్, కోదాడ, సూర్యాపేట రూరల్ కానిస్టేబుల్ శ్రీనివాస్, శివకుమార్, వెంకటేశ్వర్లకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె నరసింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల నియంత్రణలో సూర్యాపేట జిల్లా పోలీసుల కృషి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల జిల్లా పోలీసు విభాగం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటి సెల్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకోవాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ రంగ బ్యాంకులను పరిరక్షించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏపీ,టిబిఈఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి కత్తుల ఈశ్వర్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏపీ,తెలంగాణ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా రంగ బ్యాంకుల పరిరక్షణ,సామాన్య ప్రజల ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన జన జాగృతి యా త్ర హైదరాబాద్ నుండి ప్రారంభమై మంగళవారం నల్లగొండ చేరుకున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడాలని ఉమామహేష్ యాత్ర చౌటుప్పల్ మీదగా నల్లగొండ చేరుకుని సుమారు 800 కిలోమీటర్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్యాంకు ఉద్యోగులు ఏ.రాజశేఖర్,గణపతి యాదయ్య,రాజు,ఆంజనేయులు,ప్రియాంక, సంధ్య,హేమ,స్వామి,శ్రీనివాస్,ప్రవీణ్, నాగార్జున,యాదగిరి,రఫి,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రోడ్డు భద్రత ప్రతి వ్యక్తి బాధ్యతగా ఉండాలని నకిరేకల్ ఎస్ఐ వీరబాబు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా మంగళవారం నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం హైస్కూల్‌లో విద్యార్థులకు పోలీస్ కళాజాత ద్వారా అవగాహనసదస్సునిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్,డిఎస్‌పి శివరాం రెడ్డి, సీఐ వెంకటేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ఏవీఎం హైస్కూల్ ప్రిన్సిపల్ కందాల స్వప్న,శ్రీకాంత్ రెడ్డి,జితేందర్ రెడ్డి,పోలీసులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్

**ప్రజాపక్షం/నాంపల్లి:** యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలో నైపుణ్యతను పెంచుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ అన్నారు.మంగళవారం నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రికెట్ వాలీబాల్ క్రీడలు నిర్వహించి వారిలో ప్రతిభ కనబరిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పోగుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కాంతరెడ్డి,పాలగోని శ్రీకాంత్,గిరిబాబు,బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,పానగంటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రాధాన్యత

## తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) ద్వారా సూర్యాపేట నియోజక వర్గానికి చెందిన వివిధ గ్రామాల 29 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11లక్షల 88వేల ఐదు వందల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యత అన్నారు. ప్రతి అవసరమైన కుటుంబానికి సకాలంలో సాయం అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గత 18 నెలల కాలంలో ఇప్పటి వరకు సూర్యాపేట నియోజక వర్గంలోని 73 మంది లబ్ధిదారులకు రూ.30లక్షల 98వేల ఐదు వందల విలువైన ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనట్లు గుర్తు చేశారు. ఇది ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కలిగిన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. చెక్కులు అందజేయడం పట్ల లబ్ధిదారులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆరెగూడెంలో శ్రమదానం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా ఆరేగూడెంలో సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లూరి లత నాగరాజు, గ్రామ వార్డు సభ్యులు బరిగెల వెంకటేష్, పల్లె భాస్కర్, మరేబోయిన పద్మ, కొల్లూరి అంజనేయులు, కొల్లూరి ఉప్పలమ్మ, కొల్లూరి శ్రీహరి,పేరబోయిన మాధురి, మోటకొండూర్ మండల సోషల్ మీడియా కొల్లూరి హరిబాబు, గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామ పంచాయతీ పాల్గొన్నారు.

## కార్యకర్తలతో 'కాఫీ' కబుర్లు....



**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు వివిధ ఎత్తుగడలతో ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ క్రమంలో మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బస్టాండ్ సమీపంలో ఉన్న కాఫీ షాపు వద్ద కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ స్థానిక సమస్యలపై చర్చించారు. చాలా రోజుల తర్వాత ఇలా పార్టీ కార్యకర్తలు పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ సరదాగా నవ్వుకుంటూ ముచ్చటించుకోవడం గమనార్హం. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం వివిధ పార్టీల నాయకులు తమ పార్టీ తరపున బరిలో దిగే అభ్యర్థుల కోసం క్షేత్రస్థాయిలో సమాచారం సేకరిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం తమ నాయకుడు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో పలువురిని కలిసి పరామర్శించడం కొత్త ఉత్సాహాన్ని నింపింది. దీనిలో భాగంగానే హాలియా ప్రధాన రహదారిపై ఒక కాఫీ షాప్ వద్ద మాజీ ఎమ్మెల్యే భగత్ ఆగి కార్యకర్తలతో ముచ్చటిస్తూ కాఫీ తాగడం మున్సిపల్ ఎన్నికలకు తాము సిద్ధమనే సంకేతాన్ని పంపినట్లుగా ఉందని పార్టీ కార్యకర్తలు సంబరపడుతున్నారు.

# కోతుల బెడద.. కుక్కల స్వైరవిహారం

## ఇండ్ల మధ్యలో కోతులు... వీధుల వెంట కుక్కలు
## బయటికి వెళ్ళాలంటే భయం భయం
## బెంబేలెత్తుతున్న జనం..



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంతో పాటు పరిసర మండలాలు, గ్రామాల్లో ఇటీవల కాలంగా వీధి కుక్కలు, కోతుల బెడద తీవ్ర స్థాయికి చేరుకుంది. ఈ కారణంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు రోడ్లపై నడవడానికే భయపడే పరిస్థితి నెలకొంది. ఎటు వైపు నుంచి ఏ జంతువు దాడి చేస్తుందో తెలియని ఆందోళనతో ప్రజలు జీవిస్తున్నారు. వీధుల్లో గుంపులుగా కుక్కలు వీధుల్లో రాత్రిపగలు అనే తేడా లేకుండా కుక్కల గుంపులు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధుల వెంట నడిచే వారిని వెంటపడుతూ దాడులు చేయడం వల్ల పలువురు గాయాలపాలయ్యారు. కొందరు రేబీస్ వంటి వ్యాధుల భయంతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.

మూసిరోడ్డు, తిప్పర్తి రోడ్డు , పన్నాలగూడెంరోడ్డు, సూర్యాపేట రోడ్డులలో పట్టణంలోని,మండలంలోని వివిధ కాలనీల్లో కుక్కలు వాహనాలకు అడ్డంగా రావడంతో రోడ్డు ప్రమాదాలు కూడాచోటుచేసుకుంటున్నాయి.ఇళ్లపైకి ఎక్కుతున్న కోతులు మహిళలు, పిల్లలే లక్ష్యం

మరోవైపు కోతుల బెడద మరింత తీవ్రంగా మారింది. ఇళ్ల పైకప్పులు, ప్రహరీ గోడలు, చెట్లు, దేవాలయాల పరిసరాల్లో కోతులు స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.ప్రధానంగా నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ, గీతా మందిరం పరిసరాలు, అలాగే ఇతర వార్డులు, గ్రామాల్లో కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి.ఇళ్లలోని తలుపులు తెరిచి బయటకు వెళ్లాలంటేనే భయం వేస్తోందని, ఆహారం కోసం ఇళ్లలోకి చొరబడుతూ సామాన్లు నాశనం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.రోజువారీ జీవితం అస్తవ్యస్తం ఉదయం బయటకు వెళ్లాలంటే కుక్కలు వెంటపడతాయో, కోతులు దాడి చేస్తాయో తెలియక ప్రజలు భయంతోనే అడుగులు వేస్తున్నారు. చిన్నపిల్లలను పాఠశాలలకు పంపాలన్నా, వృద్ధులు బయటకు వెళ్లాలన్నా కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది.అధికారులకుప్రజల విజ్ఞప్తి

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుండటంతో, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కోతులను పట్టుకుని అరణ్య ప్రాంతాలకు తరలించే శాశ్వత పరిష్కారం అమలు చేయాలని కోరుతున్నారు.ఈ రెండు జంతు బెడదలు తగ్గకపోతే రానున్న రోజుల్లో ప్రజలు రోడ్లపై సంచరించడానికే భయపడే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి ప్రజల ప్రాణ భద్రతకు హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.



## ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు మృతి

**ప్రజాపక్షం/మునుగోడు:** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పోర్లగడ్డ తండా గ్రామానికి చెందిన వద్య భాస్కర్(34) గత 4 సంవత్సరాల నుండి మునుగోడులోని చండూర్ రోడ్డులో టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ అతని భార్య పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు.హోటల్ వ్యాపారం సరిగా జరగక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో అప్పులు ఎట్లా తీర్చాలి అనే బాధతో మనస్థాపానికి గురై సోమవారం రాత్రి అతను కిరాయికి ఉంటున్న నివాసంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు.మృతిని భార్య,తండ్రి నిద్రలేచి చూసేసరికి అప్పటికే చనిపోయినాడు.ఇట్టి విషయంలో మృతిని తండ్రి లచ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## కుక్కడం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శిబిరం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండల పరిధిలోని కుక్కడం మరియు చింతలగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ,పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు.40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. అదే విదంగా గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్,వార్డ్ మెంబర్ ఆవుల వెంకన్న,ప్రాథమిక సహకార గొర్రెల సంఘం అధ్యక్షులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయసంచాలకులుడాక్టర్ జూలకంటి వెంక రెడ్డి,మాడుగులపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ తులసి,జెవివో శ్రీలత, గోపాలమిత్ర సూపర్వైజర్ శివా రెడ్డి,గోపాల మిత్రులు నరేందర్,సందీప్ పాల్గొన్నారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చింతపల్లి :** ఈ నెల పదవ తేదీన సూర్యాపేటలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. మలిదశ ఉద్యమ నాయకులు బావండ్లపల్లి చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసినటువంటి నాయకత్వానికి ఎలాంటి గుర్తింపు లేదని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే విధంగా తగిన గుర్తింపు కోసం తెలంగాణ ఉత్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సూర్యాపేటలో తెలంగాణ ఉద్యమకారుల మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీనమోని సాయికుమార్, నక్క నరసింహ, నల్ల రాజు, నక్క కొండల్, జనుకుంట్ల నాగరాజు, నల్ల కృష్ణ, రవి, మున్నా పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో మందుల పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** చోక్లాతండా గ్రామపంచాయతీలో మేకలు, గొర్రెలకు సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. మేకలు, గొర్రెలు పెంపకం చేసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, లేని యెడల ప్రమాదాల బారిన పడే అవకాశలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు సంసోదిన్, వార్డు సభ్యులు బి.చందర్ నాయక్, గ్రామస్థులు బిచ్చ నాయక్, రాములు నాయక్, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.